ముువ్వన్నెల రెపరెపలు

సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం జరిగిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు, న్యాయనిపుణులు, సినీనటులు, అధికారులు పాల్గొనగా.. ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 75వ గణతంత్ర దినోత్సవాన్ని చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. దేశభక్తి గీతాలు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాలలు, కళాశాలల్లో అలరించాయి.

– సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం


కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి


ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట 60 అడుగుల త్రివర్ణ పతాకం


శ్యామలకుంటలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్


బోయిన్‌పల్లి క్యాంపు కార్యాలయంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి


ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మందకృష్ణ మాదిగ


బోయిన్‌పల్లి చౌరస్తాలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి


బేగంపేటలో కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి తదితరులు


సీతాఫల్‌మండి కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మారావు


పీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్


హిందూ పబ్లిక్ స్కూల్‌లో..


కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, మల్లు ప్రసాద్


జాతీయ పతాకంతో ఎమ్మెల్సీ వాణిదేవి


గణతంత్ర వేడుకలకు హాజరైన డీజీఎం వంశీ


అడ్డగుట్ట సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో..


కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో ..


బీకేగూడలో బీజేపీ నేత మర్రి శశిధర్‌రెడ్డి తదితరులు


బోయిగూడలో జెండాను ఆవిష్కరిస్తున్న కోట నీలిమ


తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


శ్రీనివాసనగర్‌లో బీజేపీ నేత శ్యామ్‌సుందర్‌గౌడ్


కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్‌యాదవ్


సీతాఫల్‌మండీలో కార్తీకరెడ్డి, బీజేపీ నేతలు


ఎస్‌సీబీనగర్‌లో కార్పొరేటర్ హేమ


గాంధీ సూపరింటెండెంట్ రాజారావు తదితరులు


బోయిగూడ ముదిరాజ్ సంఘంలో కాసాని జ్ఞానేశ్వర్


బోయిగూడ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో..

ఎలక్ట్రానిక్ వాహనాలతో పర్యావరణానికి మేలు

కంటోన్మెంట్: ఎలక్ట్రానిక్ వాహనాల వాడకం వినియోగదారులతో పాటు పర్యావరణానికి ఎంతో ఉపయోగకరమని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి అన్నారు. శుక్రవారం తాడ్‌బండ్‌లో ఏర్పాటు చేసిన 'జాయ్ ఇ–బైక్' మొదటి షోరూమ్‌ను ఆయన ప్రారంభించారు. ఎలక్ట్రానిక్ వాహనాల వాడకం వల్ల ఇంధనం, నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణానికి ఎంతో ఉపయోగకరం అని పేర్కొన్నారు. ఈ–వాహనాల వాడకాన్ని కేంద్రప్రభుత్వం ప్రోత్సహిస్తోందని వివరించారు. ఎల్‌స్టారా ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సామల శ్రీకాంత్‌రెడ్డి, షోరూమ్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ హబ్‌తో అల్మా కళాశాల భాగస్వామ్యం


మాట్లాడుతున్న అల్మా కళాశాల ప్రతినిధులు

అమీర్‌పేట: యూనివర్సిటీ హబ్‌తో ప్రత్యేక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు అమెరికాలోని ప్రముఖ విద్యా సంస్థ అల్మా కళాశాల ప్రతినిధులు ప్రకటించారు. శుక్రవారం అమీర్‌పేటలోని యూనివర్సిటీహబ్ కార్యాలయంలో అల్మా కళాశాల ఉపాధ్యక్షుడు విక్టర్ ఫించ్ మాట్లాడుతూ.. అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి ప్రత్యేక ఆఫర్లు కల్పిస్తున్నట్లు వివరించారు. ఆర్ట్స్, సైన్స్, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ వంటి వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తున్నామన్నారు. మిషిగన్‌లో 1886లో స్థాపించిన అల్మా కళాశాలకు హయ్యర్ కమీషన్ (హెచ్ఎల్‌సీ) గుర్తింపు ఉందని పేర్కొన్నారు. విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా విద్యార్థి సంస్థలు, క్లబ్‌లు, ఆకర్షణీయమైన కార్యకలాపాలతో కూడిన వాతావరణం క్యాంపస్‌లో ఉంటుందని యూనివర్సిటీ హబ్ ప్రతినిధి రవిప్రకాష్ అన్నారు. యూనివర్సిటీ హబ్ నుంచి వచ్చే వారి కోసం ప్రొఫెషనల్ మాస్టర్ ఆఫ్ బిజినెస్, సైన్స్ కమ్యూనికేషన్ అండ్ ఐటీ, సైబర్ సెక్యూరిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్, ఇన్ డేటా సైన్స్, ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్‌సైన్స్‌లో ప్రొఫెసర్ మాస్టర్ ఆఫ్ సైన్స్ ప్రత్యేక కోర్సులను అందిస్తున్నట్లు ప్రకటించారు. హబ్ వ్యవస్థాపకులు డాక్టర్ అనిల్ పల్లా పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ జాకెట్ల పంపిణీ

సనత్‌నగర్: జెక్‌కాలనీలో విధులు నిర్వహించే 17 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఫెడరేషన్ తరుపున రక్షణ జాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ ప్రవీణ, ఫెడరేషన్ అధ్యక్షుడు మల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌చందులతో పాటు ప్రతినిధులు భాస్కర్‌రావు, శివారెడ్డి, వెంకటేశ్వర్, నాగిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, డీఎస్‌రావు, శశికళ, లక్ష్మారెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ గది ప్రారంభం

సనత్‌నగర్: అమీర్‌పేట ధరంకరం రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భవిష్య భారత్, బెల్కాన్ ఇండియా సంస్థ సంయుక్తాధ్వర్యంలో డిజిటల్ తరగతిగదిని బెల్కాన్ సంస్థ గ్లోబల్ సీఈఓ లాన్స్ హెచ్ క్వాస్నీవీ శుక్రవారం ప్రారంభించారు. బెల్కాన్ ఇండియా ఎండీ ఆనంద్ భాడే, ప్రధానోపాధ్యాయులు యాదయ్య తదితరులున్నారు. సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ గదిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

దేశాభివృద్ధిలో ప్రతిఒక్కరి భాగస్వామ్యం


సినీహీరో సుమన్, అలనాటి నటి రోజారమణి తదితరులు

సనత్‌నగర్: ప్రతి పౌరుడు దేశాభివృద్ధిలో భాగస్వాములుగా నిలవాలని ప్రముఖ సినీ హీరో సుమన్ అన్నారు. బేగంపేట మోతీలాల్ నెహ్రూనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పార్కులో శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అలనాటి నటి రోజారమణితో పాటు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం గల దేశంగా ఖ్యాతి గాంచిందన్నారు. మనసైన్యంతో పాటు ప్రతి భారతీయుడు తాము ఉన్నామంటూ.. వారికి భరోసాగా నిలవాలని సూచించారు. కాలనీ అధ్యక్షులు గౌర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చెల్లా సంజయ్, కోశాధికారి చంద్రశేఖర్, కమిటీ సభ్యులు విశాల్ సూదం, జయశ్రీ నరేష్ భట్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సనత్‌నగర్: బేగంపేట, ఈఎస్ఐ సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ చరణ్‌సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బాపునగర్, ఎస్ఆర్‌నగర్ మెయిన్‌రోడ్డు, లోయర్ వాటర్‌వర్క్స్, 2 ఆర్‌టీ క్వార్టర్స్, శ్రీనివాసకాలనీ ఈస్ట్, 2ఆర్‌టీ, ఎస్ఆర్‌నగర్ బస్టాప్ వెనుక ప్రాంతం, గాయత్రీనగర్, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ నివాస ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కంటోన్మెంట్: కంటోన్మెంట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు. తిరుమలగిరి, జింఖానా ఫీడర్ల పరిధిలోని శ్రీనగర్‌కాలనీ, గోపాల్‌రావునగర్, ఎఫ్‌సీఐ కంపౌండ్, మడ్‌ఫోర్ట్, కార్ఖానా, జనక్‌పురి, పీఅండ్‌టీ కాలనీ, ఏపీటి క్రీస్‌బుక్ కాలనీ, ఆస్‌బెస్టాస్ కాలనీ ప్రాంతాల్లో శనివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు, లాల్‌బజార్, బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్, హోలీమేరీ స్కూల్, సిఖ్‌విలేజ్, దోభీఘాట్, సంజీవయ్య కో–ఆపరేటివ్ సొసైటీ, ఎస్‌బీఐ కాలనీ, ఆర్అండ్‌డీ కాలనీ, ఎల్ఐసీకాలనీ, వెంకట్‌రెడ్డి కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.00 వరకు ఫీడర్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

విజేత సూపర్ మార్కెట్ 108వ బ్రాంచీ..



కంటోన్మెంట్ విక్రమ్‌పురిలో విజేత సూపర్‌మార్కెట్ 108వ బ్రాంచ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా శుక్రవారం జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ.. 25 ఏళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వినియోగదారులకు అత్యున్నతమైన నాణ్యమైన వస్తువులు, సేవలు అందిస్తున్నామన్నారు. విజేత సూపర్ మార్కెట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్‌చౌదరి, మార్కెటింగ్ డైరెక్టర్ సిద్దార్థ, షోరూమ్ యజమానులు భూమ్‌రావు, నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

- కంటోన్మెంట్

యువత క్రీడలపై ఆసక్తి చూపాలి


క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట: యువత క్రీడలపై ఆసక్తి చూపాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం అమీర్‌పేట ధరంకరం రోడ్డులోని మున్సిపల్ మైదానంలో ×తలసాని ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్×ను ప్రారంభించారు. గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత ఇలాంటి పోటీలను వేదికగా చేసుకుని తమ ప్రతిభ చూపాలని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా రాణించాలని ఆకాంక్షించారు. మూడు రోజుల పాటు ఈ పోటీలు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 40 జట్లు పాల్గొంటున్నాయన్నారు. అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, బీఆర్ఎస్ నాయకులు సంతోష్, గులాబ్‌సింగ్, నర్సింహ, బల్‌రాం, సుమిత్‌సింగ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం తగదు



ఉస్మానియా యూనివర్సిటీ: ప్రజా యుద్ధ నౌక దివంగత గద్దర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం తగదని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఉస్మానియ యూనివర్సిటీలో పేర్కొన్నారు. శుక్రవారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఏఐఎస్ఎఫ్, అంబేడ్కర్ విద్యార్థి సంఘం, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థి నేతలు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం మండలం, తెల్లాపూర్ మున్సిపాలిటీలో అనుమతి తీసుకుని ఏర్పాటు చేస్తున్న గద్దర్ విగ్రహం నిర్మాణానికి అడ్డంకులు సృష్టిస్తున్న హెచ్ఎండీఎస్, పోలీసులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎలాంటి అడ్డంకులు సృష్టించకుండా ప్రభుత్వం జోక్యం చేసుకుని విగ్రహాన్ని ఏర్పాటు చేయించాలని విద్యార్థి నాయకులు కోరారు. లేదంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. విద్యార్థి సంఘాల నేతలు నెల్లి సత్య, నామ సైదులు, లెనిన్, దివాకర్, నాగేందర్, సునీల్, రాఘవేందర్, బసవరాజు, వెంకటేష్, రణధీర్, రవి తదితరులున్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

లాలాపేట: తార్నాక డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ డెంటల్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. దాదాపు 100 మందికి దంత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా టూత్‌బ్రష్‌లను పంపిణీ చేశారు. వంజరి సంఘం ముఖ్య సలహాదారు సాల్వేరు ముత్తయ్య, సంఘం అధ్యక్షుడు కాలేరు నరేందర్, కార్యదర్శి అమర్, కోశాధికారి అమరేందర్, సురేందర్, కరిపె ప్రవీణ్‌కుమార్, కాలేరు విశ్వనాథం, మాణిక్‌ప్రభు, సత్యం, అంజనేయులు, రామోజీ, అర్జున్, అనిల్ తదితరులున్నారు.

ప్రమోద్‌కుమార్‌కు డాక్టరేట్



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ సోషియాలజీ విభాగం పరిశోధక విద్యార్థి ప్రమోద్‌కుమార్‌కు పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ పట్టా లభించింది. సోషియాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ పరాంకుశం వెంకటరమణ పర్యవేక్షణలో 'ఇంపాక్ట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ స్కీమ్స్ ఇన్ డెవలప్‌మెంట్ ఆఫ్ షెడ్యూల్డ్ కాస్ట్ స్టూడెంట్స్ – ఎ సోషియోలజికల్ స్టడీస్ ఆఫ్ వరంగల్, డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై పరిశోధనకు డాక్టరేట్ లభించింది.

కూరగాయల ధరలు

సనత్‌నగర్: రైతుబజార్‌లో కూరగాయలు టమాటా రూ.21, నల్లవంకాయ 18, పొడుగు వంకాయ 18, బెండ 45, పచ్చిమిర్చి 50, బజ్జీమిర్చి 45, క్యాప్సికమ్ 50, పచ్చకాకర 38, పందిరిబీర రూ.45, క్యాబేజీ 23, క్యారెట్ 25, దొండ రూ.28, గుండుబీన్స్ రూ.50, గింజ చిక్కుడు 28, గోకర 50, కీర 18, దోస 25, బీట్‌రూట్ 15,ఉల్లి రూ.22, ఆలు 23, చామ 60, మొరంగడ్డ 26, కంద రూ.50, సొరకాయ రూ.11, పొట్ల రూ.13, అరటి 9, మునగ 4–6, ముల్లంగి 4–6. ఈ ధరలు శనివారం ఉదయం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.


తార్నాక మదర్‌స్కూల్‌లో..


తార్నాక హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..